# కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేపట్టడం వల్లే మేడిగడ్డ కుంగిపోయింది

- పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు



కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ ఆయకట్టు అనతి కాలంలోనే కుంగడంతో బిఆర్ఎస్ అవినీతి బయటపడిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణరావు అన్నారు. ఆయన మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రములోని గౌడ కాలనీలో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని అనంతరం విలేకరుల సమావేశంలో విజయరమణారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ లక్షల కోట్ల అప్పులు చేసి కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కడుతుంటే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని నాణ్యత లేకుండా ప్రాజెక్టు నిర్మిస్తున్నారని కేంద్ర జల వనరుల శాఖకు ఎన్నిసార్లు నివేదించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు అన్నారు. ఈ రాష్ట్రంలో,ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందని నాగార్జున సాగర్,శ్రీశైలం,ప్రాజెక్టు,లోయర్ మానేరు డ్యాం ఎన్నో ఏళ్ల క్రితం కడితే ఇంతవరకు చెక్కుచెదరలేదు అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రారంభిస్తే ఇందిరాగాంధీ ప్రధాని అయిన తర్వాత ఆ ప్రాజెక్టుతో పాటు ఎస్సారెస్పీ కాలువలు పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడం జరిగిందని అలాంటి ప్రాజెక్టు కూడా ఇంతవరకు ఏ లోపం లేకుండా ఉందన్నారు. ఇటీవల రాహుల్‌గాంధీ పెద్దపల్లి,మంథని సభలో కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యతీ లోపంతో అవినీతి జరిగింది అంటే కేటీఆర్ ఆ మాటలను వక్రీకరించి ప్రాజెక్టు చూస్తే తెలుస్తుంది అన్నాడని,ప్రస్తుతం నాణ్యత లేని పనులతో మేడిగడ్డ ప్రాజెక్టు వంతెన కుంగిందని దీనికి కేటీఆర్ ఏం సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఇంత అవినీతి జరిగి నాణ్యత లేకుండా పనులు చేసి ప్రజలకు భారము మోపిన సీఎం కేసీఆర్‌తో పాటు కేసీఆర్,హరీష్ రావులు మేడిగడ్డ విషయంలో వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలి అని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కాకుండా ఈ నియోజకవర్గంలో మానేరు,హుస్సేన్ మియా వాగులో వేసవి కాలంలో కట్టిన చెక్ డ్యాములు వానకాలములోనే కుప్పకూలిపోయాయని దీంతో బిఆర్ఎస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజల సొమ్ముతో ఎంత అవినీతి పాల్పడుతున్నారో రైతులు గమనించాలి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు ఒక్క చుక్క కూడా అందలేదు. 2018 ఎన్నికల ముందు కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మించేటప్పుడు బస్సులు పెట్టి సీఎం కేసీఆర్ రైతులకు ప్రాజెక్టు చూపించారని, ప్రస్తుతము కూడా ఇదే రైతలుకు బస్సులు పెటట్టి కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు చూపించగలరా అని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ ముఖ్యమైన ఆనకట్ట అని ఈ ఆనకట్ట కుంగితే కేంద్రంలో ఉన్న బిజెపి స్పందించడం లేదు అన్నారు. చిన్న చిన్న నేరాలు జరిగితేనే సిఐడి, ఈడి, సీబీఐ, తో విచారణ జరిపించే ఈ బిజేపి ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్ట కుంగితే ఎందుకు స్పందించడం లేదు అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మేడిగడ్డ ఆనకట్టపై సంబంధిత ప్రత్యేక అధికారులతో దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రధానమంత్రి మోడీ,అమీషా,జల వనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకావత్‌లు దర్యాప్తు జరిపించేందుకు ఎందుకు వెనకాడుతున్నారు అన్నారు. టిఆర్ఎస్బిజెపి రెండు ఒకటే అన్నారు. అనంతరం ఆయా పార్టీలకు చెందినవారు వెన్నంపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈర్ల నరేష్, ఇల్లందుల మహేష్, ఈర్ల నితిన్ వంశీకృష్ణ, ఈర్ల రాజు, కాశీపాక రమేష్, జంపాల పవన్, కాదసి మధుకర్, కోదాటి అరవింద్, వంశీ, సునీల్, అశోక్, మిడిదొడ్డి నితిన్, మధుకర్, రాజేందర్, రాజుకుమార్, మధుకర్, రాములు, లింగయ్య, మహేందర్, ఆనంద్, లింగయ్య, రాజలింగు, స్వామి, ఈర్ల సిదార్థ, అనిల్, విక్రమ్, శ్రవణ్, విష్ణువర్ధన్, గొర్రె ప్రసాద్, సొంత గూటికి తిరిగచ్చిన ఇదులపూర్ గ్రామానికి చెందిన నేదూనురి అభిలేష్ వారితో పాటు మధు, ప్రవీణ్‌రెడ్డి, అజయ్, బందరపు కుమార్, భగత్, రాహుల్ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాద్యక్షులు చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపిన విజ్ఞన్న,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడుగా జనవేన సదయ్య, నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎమ్ డి మునీర్, అల్లం దేవేందర్, క్రాంతి, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, డ్యాగెటి రామచంద్రం, ఉన్నారు.

## దసరా వేడుకల్లో బిఆర్ఎస్ అభ్యర్థి



మంథని, అక్టోబర్ 24, (మనం న్యూస్): విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. సోమవారం మంథని,8వ కాలనీ,సెంటనరీకాలనీలో జరిగిన దసరా ఉత్సవాలు,రాంలీల కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. మంథనిలో జరిగిన ఉత్సవాల్లో భాగంగా స్థానిక కోర్టు సమీపంలోని జమ్మిచెట్టు వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మంథని పట్టణ ప్రజలు వారిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సెంటనరీకాలనీ రాణిరుద్రమదేవి స్టేడియం, 8వ కాలనీలో వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామ్‌లీలలో ఆయన పాల్గొని రావణదహనం చేశారు. రామ బాణాన్ని సంధించి వేడుకలను ఆయన ప్రారంభించారు. దసరా వేడుకల్లో పాల్గొన్న పుట్ట మధూకర్ నియోజకవర్గంలోని ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే చెడుపై మంచి విజయం జరిగిన నేపథ్యంలో మనం జరుపుకునే విజయదశమి వేడుకలు ప్రతి ఒక్కరి దశ మార్చేలా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పన్నూర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



రామగిరి, అక్టోబర్ 24, (మనం న్యూస్) : రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పన్నూరు ఎక్స్ రోడ్ వద్ద సోమవారం గుర్తుతెలియని ఆటో ఢీ కొనగా ఒకరు మృతి చెందారు. రామగిరి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం లొంక కేసారం గ్రామానికి చెందిన కారుపాకల సదయ్య(40),తండ్రి ఎల్లయ్యకు చెందిన అనునతడు తన మోటారు సైకిల్ ఎపి 15 ఎవి 7604 పై బేగంపేట గ్రామంకు తన అల్లవారింటికి వెళ్తుండగా సాయంత్రం 6.30 గంటల సమయంలో ఢీ కొట్టగా తలకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచనలపై మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తల్లి కారుపాకల రాజమ్మ ఇచ్చిన పిర్యాదు పై కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఎస్ఐ కటిక రవిప్రసాద్ తెలిపారు.

# తెలంగాణ సర్కార్‌లో అన్ని కులాలకు సముచిత స్థానం

- అన్ని వర్గాలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాల అమలు
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్



మంథని, అక్టోబర్ 24, (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంతో అన్ని కులాలు,మతాలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా పరిషత్ చైర్మన్,పుట్ట మధూకర్ అన్నారు. విజయదశమి పండుగను మంథని పట్టణంలోని రాజగృహాలో హిందూ,ముస్లిం,క్రిస్టియన్ మత పెద్దలతో కలిసి ఆయన సహంక్తి భోజనం చేశారు. దసరా పండుగ రోజున అన్ని మతాల వారితో ఒక్కచోట కలిసి భోజనం చేయడం ఆనందంగా ఉందన్నారు. తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి అన్ని వర్గాలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వాలు కులాలు, మతాలను వాడుకుని అధికారం కోసం ఆవపడ్డారని ఏనాడు అందరిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చి ఐక్యతతో ఉండేలా ఆలోచన చేయలేదని అన్నారు. సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి హిందూ, ముస్లిం, క్రిష్టియన్‌ల సంప్రదాయాలకు అనుగుణంగా అతిపెద్దగా జరుపుకునే బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ లాంటి పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రభుత్వపరంగా కానుకలు అందిస్తున్నారని ఆయన తెలిపారు. ముందు చూపుతో బావితరాల భవిష్యత్ గురించి,గొప్పగా ఆలోచన చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన ప్రతి వర్గాలకు భరోసా ఇస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ లా సెక్రటరీకి ఘన సన్మానం



సుల్తానాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): హైదరాబాద్ ఏసిబి కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి ఇటీవల తెలంగాణ ప్రభుత్వలా సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన రెండ్ల తిరుపతి సోమవారం సుల్తానాబాద్ విచ్చేశారు. దసరా పండుగ సందర్భంగా స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు సౌమిత్రి శ్రవణ్ చార్యులు తిరుపతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. తిరుపతి వెంట స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,మాజీ2 వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజబింకార్ జగన్,మాజీ ఎంపిటిసి పల్లా సురేష్,సీనియర్ జర్నలిస్ట్ సాదుల సుగుణాకర్, సర్వేష్, సిరిపురం రమేష్, సామల రాజేంద్రప్రసాద్‌లు ఉన్నారు.

## సుందరగిరి ఆలయానికి వాటర్ కూలర్ అందించిన సింగిరెడ్డి



చిగురుమామిడి, అక్టోబర్ 24, (మనం న్యూస్): మండ లంలోని సుందరగిరి గ్రామం లో వెలిసిన కోరమీసాల శ్రీ వెంకటేశ్వ ర స్వామి దేవాల యానికి మండ ల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి రఘుపతిరెడ్డి 25వేల రూపాయల విలువైన వాటర్ కూలర్‌ను విరా ళంగా అందించారు. మంగళవా రం దేవస్థానం చైర్మన్ గందే సంపత్ కుమార్ సమక్షంలో ఆలయా నికి అందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడు తూ ఆలయ అభివృ ద్ధికి కృషి చేస్తున్న భక్తులందరికీ దేవుని దీ వెనలు మెండుగా ఉంటాయని తెలిపారు. గత బ్రహ్మోత్సవాల సమయంలో ఆలయ అర్చకులు శేషం నరసింహచారి సూచన మేరకు సిం గిరెడ్డి రఘుపతి రెడ్డి ఆలయం చుట్టూ విద్యుత్తులై ట్లను ఏ ర్పాటు చేశారని తెలిపారు. అలాగే నీటి వసతిని మెరు గుప రిచేందుకు వాటర్ ఫ్రిడ్జ్‌ను బహుకరించారని, ఆయనతో పా టు ఆయన కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి దీ వెనలు మెండుగా ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఈ కుటుంబం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొల్లం వెంకటలక్ష్మి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, గుడి పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం, రావణ దహనం





సిర్పూర్ టి, అక్టోబర్ 24, (మనం న్యూస్): మండల కేంద్రంలో విజయదశమి పండగ వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. విజయదశమి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ, హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాసుడి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. మొదటగా వెంకటేశ్వర ఆలయం చుట్టూ పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం వేద పండితులు స్వామివారిని ఊరేగించి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టదిక్పాలకులు, గణపతి వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. సాంప్రదాయబద్ధంగా నైవేద్యాలు స్వామి వారికి సమర్పించారు. అనంతరం భక్తులందరి సమక్షంలో వేదమంత్రాలతో శ్రీనివాసుడికి అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తజనం సందర్భంగా మారిన రథోత్సవం శ్రీనివాసుని కళ్యాణం అనంతరం నిర్వహించిన రథోత్సవం కార్యక్రమం భక్తజన సంద్రంగా మారింది. మండల కేంద్రంలోని పలు వీధులు భక్తులతో కిటకిటలాడింది. శ్రీనివాస వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ నినాదాలతో గోవింద నామస్మరణలతో సిర్పూర్ పట్టణం మార్మోగింది. రథోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర ఆలయం నుండి పలు వీధుల గుండా డోనల్ ప్రాంతం వరకు ఒగ్గడోలు కళాకారులు మరియు డప్పు కళాకారులు ఆధ్వర్యంలో డప్పు చప్పుల్లతో విన్యాసాలతో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర ఆలయంలో పండితులు ప్రత్యేక పూజలు చేసారు. దసరా పండగను పురస్కరించుకొని పట్టణంలోని పాతట్లగూడలో ఎల్లమ్మ ఆలయంలో ఉప సర్పంచ్ తోట మహేష్ ఎస్సై దీకొండ రమేష్ లతో పాటు భక్తులందరూ షమీ పూజ నిర్వహించారు. షమీ పూజ అనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అదే విధంగా పట్టణంలోని వాగులో కౌటాల సిఐ సాదిక్ పాషా, సిర్పూర్ టి ఎస్ ఐ దీకొండ రమేష్ లతో రావణ దహన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పక్క రాష్ట్రం అయిన మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దసరా వేడుకలను సహకరించిన పోలీసు బృందానికి ఆలయ కమిటీ మరియు హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కౌటాల సిఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో సిర్పూర్ టి ఎస్ ఐ రమేష్ ఇతర మండలాల ఎస్సైలు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ వైపు ఎలిగేడు వైస్ ఎంపీపీ చూపు..??

- బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



ఎలిగేడు, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఎలిగేడు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం..?? గత 13 సంవత్సరాలుగా ఆనాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలందించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎలిగేడు మండల వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్,బిఆర్ఎస్ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటన తెలిపారు. తన రాజీనామా లేఖను జిల్లా అధ్యక్షునికి మండల అధ్యక్షుడికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తు రాజకీయం రెండు మూడు రోజుల్లో తెలియజేస్తామని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చిగురుమామిడి, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చి గురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20 01-2002వ ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని మంగళ వారం ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికి పైగా పూర్వ విద్యార్థులు 21 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనో పాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉ ద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండ గ వాతావరణం నెలకొంది. కేక్‌కట్‌చేసి నఅనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజ నాలు చేశారు. సంతోషం లోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆ పద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. ఈ కార్య క్రమంలో గురువులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి, పన్యాల భూప తిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు షేక్ మహమ్మద్ బియబాని, పెనుకుల తిరుపతి, పెనుకుల రమేష్, పోలజు రాజు, పన్యాల రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బెజ్జంకి అశోక్, శ్రీ కాంత్ రెడ్డి, ఎండి అక్బర్, సతీష్, జంగ శ్రీను, సురేష్, కవ్వంపల్లి శ్రీనివాస్, కిషన్, వంగ శ్రీనివాస్, అనిత, వసంత, మంజుల, రజిత, స్వరూప పాల్గొన్నారు.

# నేదునూర్ నిర్వాసితులను పట్టించుకోని ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్



తిమ్మాపూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూర్ పవర్ ప్రాజెక్టు కోసం రైతుల నుండి సేకరించిన భూని ర్వాసితులను బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని మానకొండూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ఆరోపించారు. మంగళవారం రేణికుంట, గొల్లపెల్లి, లక్ష్మీదేవిపల్లి, నేదునూర్, వచ్చునూర్, రాంహన్మాన్ నగర్, జూగుండ్ల గ్రామాల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు రేణికుంట, గొల్లపెల్లిలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చునూర్‌లో ఆరెపల్లి మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో చాలా సమస్యలున్నాయని వాటిని పట్టించుకునే స్థితిలో ప్రజాప్రతినిధులు లేరని విమర్శించారు. సమస్యలపై అడిగే వ్యక్తులు, ప్రజాప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, గొల్లపెల్లి నుండి జూగుండ్ల వరకు జరిగిన అభివృద్ధి పనులన్నీ తన పరిపాలనలో జరిగినవే తప్ప, ఎటువంటి కొత్త పనులను ఎమ్మెల్యే రసమయి చేయలేదన్నారు. దీనితో ఎన్నో రకాల మౌలిక సదుపాయాలు లేని గ్రామాలుగా మిగిలిపోయాయని, ఈ గ్రామాల సమస్యలన్నింటిపై తనకు పూర్తి అవగాహన ఉందని, దళితుల సంక్షేమంపై తాను కట్టుబడి ఉంటానని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, బీజేపీ నాయకులు బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, చింతం శ్రీనివాస్, కరివేద లక్ష్మారెడ్డి,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, తమ్మనవేణి రాజు యాదవ్, బోనాల మోహన్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కాల్వ శ్రీనివాస్, గడ్డం అరుణ్, ఎల్కపల్లి స్వామి, జంగ సునీల్ రెడ్డి, పాశం రాఘవరెడ్డి, వడ్లకొండ శ్రీహరి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఉప్పులేటి జీవన్, బాబు, మేకల శ్రీనివాస్, పల్లె కుమార్, ఉప్పునూటి సాగర్, చందు, కొలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు



తిమ్మాపూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ మృతికి కారణమైన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఎల్ఎండి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పొలంపల్లికి చెందిన రాపర్తి స్వామి (శ్యామ్) అదే గ్రామానికి చెందిన ఒక యువతితో తాను దిగిన ఫొటోను తన ఫోన్‌లో స్టేటస్ పెట్టి యువతికి వచ్చిన సంబంధాన్ని చెడగొట్టడంతో మనస్థాపానికి గురైన యువతి గతంలో క్రిమిసంహారకమందు సేవించింది. చికిత్స పొందుతూ మరణించడంతో ఈ ఘటనలో యువతి మృతి కారణమైన స్వామిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపారు.

## దాడి ఘటనలో పలువురి అరెస్టు

వేములవాడ, అక్టోబర్ 24, (మనం న్యూస్): వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన గుడిసె తిరుపతి అనే వ్యక్తిపై పాత కక్షలలో దాడి చేసిన గుడిసె కరుణాకర్, గుడిసె దిలీప్, గుడిసె కార్తిక్ అనే వ్యక్తులను మంగళవారం వేములవాడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ మాట్లాడుతూ శాత్రాజుపల్లికి గ్రామానికి చెందిన గుడిసె తిరుపతి అనే వ్యక్తిపై బీరు సీసాలు,బండరాళ్లతో కొంత మంది యువకులు దాడి చేయగా తీవ్ర రక్త గాయాలైనట్లు తెలిపారు. బాధితుని తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాత కక్షలు మనసులో పెట్టుకొని దాడులకు దిగిన వారిపై పలు ఐపిసి సెక్షన్ లలో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.వ్యక్తుల మధ్య ఏమైనా తగాదాలు ఉంటే పోలీస్ స్టేషన్ వచ్చి దరఖాస్తు ఇవ్వాలని, దాడులకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి వేడుకలు



మంచిర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మంచిర్యాల శాఖా ఆధ్వర్యంలో గర్మిల్లా రాంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విజదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంపూర్ణ హిందూ సంఘటన కోసం డాక్టర్ హెగ్డే వార్ 1925సంవత్సరంలో విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించినట్లు తెలిపారు. సంపూర్ణ హిందూ సమాజ సంఘటన కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన జరిగిందని, శక్తి ఉపాసన చేసిన విజయ కాంక్షతో కూడిన హిందూ సమాజమే అన్ని సమస్యలపై విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితి గా మిమ్స్ కాలేజీల అధినేత శ్రీనివాస రాజు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ్ చాలకులు డాక్టర్ బద్రీనారాయణ, జిల్లా కార్యవాహ కృష్ణ భాస్కర్, నగర కార్యావాహ పర్వతాల నర్సయ్య, జిల్లా సంపర్గ ప్రముఖ్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు



మంచిర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): మంచిర్యాల నియోజవర్గంలోని దండేపల్లి మండల పరిధి చింతపల్లి, ముత్యంపేట్, కొత్త కొమ్ముగూడెం, రెబ్బెనపల్లి గ్రామాల కు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 150 కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు నడిపెల్లి దివాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ చేరగా, వారికి యువ నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా నస్పూర్ మున్సిపాలిటీ కి చెందిన పిఏసిఎస్ డైరెక్ట ర్ కోయ్యాల కొమురయ్య ఇటీవల కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లి తిరిగి బిఆర్ఎస్‌లో చేరారు.సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ఆకర్షితులై తాము బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## సిపిఐ నేత నారాయణకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి

- ఏఐటియుసి నేతలు




మంచిర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): ప్రచార మాధ్యమాల్లో వస్తున్న కథనాలు చూసి ఫయాజ్ అనే కాంగ్రెస్ నాయకులు సిపిఐ జాతీయ నేత నారాయణతో చర్చించడం పద్ధతి కాదని, విచక్షణ కోల్పోయి మాట్లాడటం క్షమించరాని విషయాలని ఏఐటియుసి నేతలు రామడుగు లక్ష్మన్, తదితర నాయకులు తీవ్రంగా ఖండించారు. సిపిఐ జాతీయ నేత నారాయణ కు కాంగ్రెస్ నేత, కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొత్తులో బాగంగా కమూనిస్ట్ పార్టీకి చెన్నూర్ నియోజకవర్గాన్ని కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని,చర్చలు జరుగుతున్నాయని అయితే ఎవరికీ టికెట్ ఇచ్చిన ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించుకోవలసిన భాద్యత కాంగ్రెస్, సిపిఐలపై ఉందన్నారు. ఈ విషయాలను వదిలేసి, జిల్లా, రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చించుకోవాలి కానీ ఇలా మాట్లాడటం సరి కాదన్నారు. టికెట్ ఎవరికి వచ్చినా కలసి కట్టుగా ఉమ్మడి అభ్యర్థి ని గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో పాటు సిపిఐ పార్టీ కూడా బలంగానే ఉందని, కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా అందులో వాస్తవం లేదని ,ఓటర్లు కూడా తప్పుడు వార్తలు నమ్మవద్దని కోరారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తాము కట్టుబడి పనిచేస్తామని, ఏ పొత్తులో ఏ పార్టీ అభ్యర్థి నైనా గెలిపించుకుంటామని తెలిపారు.

## బాలికపై అత్యాచారయత్నం

ఆర్మూర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): ఆలూరు మండలంలోని ఓ మేజర్ గ్రామపంచాయతీలో తొమ్మిదేళ్ల చిన్నారిపై ఓ కామాంధుడు అత్యాచార యత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆలూరు మండలంలోని ఓ మేజర్ గ్రామపంచాయతీలో నివాసం ఉండే తొమ్మిదేళ్ల చిన్నారిపై, కోయ వెంకటేష్ అనే వ్యక్తి ఆదివారం అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనను చూసిన మరో చిన్నారి కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుండిపరారయ్యాడు. అప్పటి నుంచి ఆ కులానికి సంబంధించిన ప్రతినిధులకు దొరకకుండా నిందితుడు తప్పించుకు తిరిగాడు. ఆ బాలిక కుటుంబ సభ్యులు ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితున్ని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకుని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిసింది. కాగా అత్యాచారానికి పాల్పడ్డ వెంకటేష్ కు గతంలో పెళ్లయి, విడాకులు అయిందని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# రామగుండంలో అవినీతి పాలనను అంతమొందించండి

- ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచండి
- ఆడబిడ్డగా ఒక్క అవకాశం కల్పించండి
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి





గోదావరిఖని, అక్టోబర్ 24, (మనం న్యూస్): రామగుండంలో అవినీతి పాలనను అంతమొందించి, అవినీతి నాయకులకు చరమ గీతం పాడాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని 46వ డివిజన్ లోని కాకతీయ నగర్, ఎన్టీఆర్ నగర్, రమేష్ నగర్ లలో పాదయాత్ర నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించడంతోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సంధ్యారాణికి మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రామగుండంలో నోట్ల కట్టల నాయకులకు, సామాన్య మహిళ నాయకురాలికి మధ్య పోరాటం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అయినా సరే ఎలాగైనా గెలవాలని కొంత మంది నాయకులు చూస్తున్నారని, వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాలని,ఎన్నో పరిశ్రమలతో పాటు దేశ రక్షణలో కీలక భూమిక పోషిస్తున్నారని,మోడీ దేశ ప్రజల కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రామగుండంను అవినీతిమయంగా మార్చిన నాయకులను నిలదీసే సమయం వచ్చిందని,అలాంటి నాయకులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రామగుండం ఆడబిడ్డగా ఆదరించి తనకు ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల రవిందర్ రెడ్డి,మాతంగి రేణుక, షంషీర్, పాష, రాజారాం, జెన్నన్న, బోడకుంట జనార్ధన్, సంజీవ్, రంజీత్,సత్యం, రవితేజ, బాలు, నవీన్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎఫ్ ఉన్నతాధికారులతో సిపి విస్తృత స్థాయి సమావేశం




కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24, (మనం న్యూస్): జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా కు కేటాయించిన కేంద్ర పోలీసు బలగాల ఉన్నతాధికారులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు మంగళవారం కమిషనరేట్ కేంద్రంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ పోలింగ్, పోలింగ్ డే, పోస్ట్ పోలింగ్ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ కేంద్ర బలగాల సహాయంతో జిల్లాలో ఏరియా డామినేషన్ , ఫ్లాగ్ మార్చ్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న ప్రాంతాల్లో పాయింట్ పెట్రోలింగ్ నిర్వహిస్తామని, ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి లలో వీరిని నియమిస్తామని తెలిపారు. క్యూఆర్టీలు గా విభజించి సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పూట్ పెట్రోలింగ్ కోసం ప్రణాళిక సిద్ధం చేశామని పేర్కొన్నారు. తద్వారా ప్రశాంత వాతావరణంలో జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తామన్నారు. జిల్లా ప్రజలు, ఓటర్లు పోలీసులకు, కేంద్ర పోలీస్ బలగాలకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సిపి కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి.రాజు, సిపిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ లు మురుగవేల్, అనుజ్ కుమార్, సంజయ్ కుమార్, ఏసిపిలు జి.నరేందర్, టి.కరుణాకర్ రావు, ఎఆర్ ఎసిపి ఇ.ప్రతాప్, ఎన్నికల సెల్ ఎసిపి విజయ్ కుమార్, సిఎపిఎఫ్ ఇన్స్పెక్టర్లు విపిన్ సింగ్, అభయ్ సింగ్, కమిషనరేట్ లోని పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## రెబ్బెన పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సురేష్ కుమార్




కొమురంభీమ్ ఆసిఫాబాద్, అక్టోబర్ 24, (మనం న్యూస్): రెబ్బెన పోలీసు స్టేషన్‌ను ఎస్పీ కె.సురేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనికీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్సై చంద్రశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా ఉంటూ, వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం గస్తీ నిర్వహించాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానంను పోలీస్ స్టేషన్‌లో అమలు చేయాలని సురేష్‌కుమార్ సూచించారు. అదేవిధంగా పాత పోలీస్ స్టేషన్ కూడా పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గ్గామాత రథ యాత్ర



మంచిర్యాల, అక్టోబర్ 24, (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలో శ్రీ దుర్గామాత రథయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విజయదశమి పర్వదినాన్ని పట్టణంలో అత్యంత వేడుకగా జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి ఒకరికొకరు అలయ్‌బలాయ్ తీసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాంనగర్ లోని దుర్గామాత దేవాలయం లో మార్వాడి సేవాదళ్ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసారు. దేవాలయంలో ఉదయం నుంచే భక్తులు క్యూ కట్టారు. ఆలయం ముందు ఆడిన దండియా నృత్యం అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం పట్టణంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద ఉత్సవాలు భక్తి శ్రద్దలతో జరిపారు. ఈ దుర్గా మాతకు దసరా పూజలు చేసి అక్కడినుంచి శోభాయాత్రను ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రారంభించారు. ఈ యాత్ర ఆలయం నుంచి మార్కెట్, రాంనగర్,కాలేజీ లద్వారా గోదావరి ఒడ్డున శివాలయం వరకు సాగింది. అనంతరం అక్కడ నడిపెల్లి దివాకర్ రావు  ఇతర ప్రముఖులు జమ్మిపూజ చేసారు. అనంతరం జమ్మి ఆకుతో ఒకరికిఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ దుర్గాదేవి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా లభించాలని, అన్నివేళలా మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సురేష్ బల్దా, హరికృష్ణ, గాదె సత్యం ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .ఇక్కడ గోదావరి నది ఒడ్డు శివాలయం ప్రాంగణం ప్రజలతో, కార్లు,ద్విచక్ర వాహనాలతో క్కిరిసి పోయింది. పోలీసులు తగిన బందోబస్తు చేసారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. తర్వాత దుర్గా మాత రథ యాత్ర శివాలయం నుంచి బయలుదేరి దారి వెమ్మట భక్తులతో తిరిగి విశ్వనాథ ఆలయంకు చేరుకున్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా జమీల్



కరీంనగర్, అక్టోబర్ 24, (మనం న్యూస్): జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధిగా నగరానికి చెందిన మహమ్మ ద్ అబ్దుల్ జమీల్ ను నియమించినట్లు జిల్లా మైనార్టీ సెల్ అ ధ్యక్షుడు మహమ్మద్ తాజు ద్దీన్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం జమీల్‌కు ఉత్తర్వులు అం దించారు. ఈ సందర్భంగా అబ్దుల్ జమీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలో పేతం కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ద్వారానే అ న్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియావ ఃకానికి సహకరించి న మైనార్టీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అ బ్దుల్లా సోహైల్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షు డు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు, పీసీసీ అధికార ప్రతిని ది రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహసీన్, డీసీసీ జనరల్ సెక్రెటరీ సి రాజ్ హుస్సేన్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు స య్యద్ అఖిల్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ లయిక్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, నాయకులు ఇమ్రాన్, కలిం, వసీం లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట రూ.లక్షల కోట్లు ప్రజాధనం దుర్వినియోగం

- బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 24 (మనం న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు. నిధులు, నీళ్ల నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుశ పాలనతో ఒంటెద్దు పోకడలతో ప్రాణహిత చేవెళ్ల ప్రాణం తీసి కమీషన్ కోసం రీడిజైనింగ్ పేరుతో లక్షల కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడంతో అవినీతి బట్టబయలైందని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం దశలోనే ఈ ప్రాజెక్టు వలన ప్రజలకు రైతులకు ఎలాంటి లాభదాయకం ఉండదని చెప్పడం జరిగిందని, నాసిరకం పనుల వలన ఇంజనీర్లు కాంట్రాక్టర్లు,ప్రభుత్వ నిర్లక్ష్యం వలన లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులైన రాష్ట్ర ప్రభుత్వంపై ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, ఎల్అండ్‌టి సంస్థ పై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. నిజా నిజాలు ఎక్కడ బయట పడుతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ని సందర్శించడానికి వెళ్లిననాయకులను అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎప్పటికైన రాష్ట్ర ప్రభుత్వ అవినీతి భాగోతం బయటపడక తప్పదని, ఇందుకోసం కేసీఆర్ ప్రజా కోర్టులో మూల్యం చెల్లించక తప్పదని సృజన్ కుమార్ హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



చిగురుమామిడి, అక్టోబర్ 24, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ పాఠశాల 1996 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా 27 ఏళ్ల అనంతరం ఒక్క చోటకు చేరి ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్నేహితులను కలిసి ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చోటుచేసుకున్న పరిణామాలు, ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు రామోజీ కృష్ణమాచారి, సుందరగిరి దేవస్థానం చైర్మన్ గందే సంపత్, పత్తెం వెంకన్న, గంధె రమేష్, బూట్ల కవిత, శ్రీకళ, సుభాషిని, వెంకటలక్ష్మి, కక్కర్ల రాజయ్య, సంపత్, బాలయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంచనాలతో పోలీస్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

రాయపర్తి, అక్టోబర్ 24, మనం న్యూస్ : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన టిఎస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గుడెల్లి రాజేష్ అంత్యక్రియలు మంగళవారం అధికార లాంచనాలతో సోమవారం నిర్వహించారు. టిస్‌పిఎస్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రాజేష్ కరెంటు షాక్ తో మరణించారు. సోమవారం తన స్వగ్రామం మైలారం గ్రామంలోని స్మశాన వాటికలో అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ ఏఎస్పి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

